NAVA LIMITED

NAVA /SECTL /120/2026-27
July 21, 2026

Listing Department
National Stock Exchange of India Limited
Exchange Plaza, 5th Floor,
Plot No. C/1, G Block
Bandra Kurla Complex, Bandra (E)
MUMBAI – 400 051
NSE Symbol: 'NAVA'

Dept. of Corp. Services
BSE Limited
Phiroze Jeejeebhoy Towers,
Dalal Street
MUMBAI – 400 001

Scrip Code: '513023' / 'NAVA

Dear Sir/ Madam,

Sub: Newspaper advertisement regarding intimation of date of 54th Annual General Meeting (AGM), Book closure, e-Voting and Record Date.

Ref: Regulation 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

*****

Please find enclosed copies of the newspaper advertisement published in Business Standard-English version and Mana Telangana-Telugu Version on July 21, 2026, pertaining to intimation of date of 54th Annual General Meeting (AGM), Book closure, e-Voting and Record date.

This is also made available on Company's website at:
https://www.navalimited.com/investors/financials/annual-reports/

Kindly take the same on record and acknowledge the receipt.

Thanking you,

Yours faithfully,
for **NAVA LIMITED**

VEGESINA SATYANARAYANA RAJU
Digitally signed by VEGESINA SATYANARAYANA RAJU
Date: 2026.07.21 12:31:41 +05'30'

VSN Raju
Company Secretary
& Vice President

Encl: as above

Regd. Off.: Nava Bharat Chambers, 6-3-1109/1, 3rd Floor, Raj Bhavan Road, Somajiguda, Hyderabad - 500 082, Telangana, India. CIN: L27101TG1972PLC001549
T +91 40 40345999, +91 40 23403501 E nava@navalimited.com; investorservices@navalimited.com W www.navalimited.com
ISO 9001 | ISO 14001 | ISO 45001 | ISO 50001

Havells' Q1 growth story meets a margin hurdle

Robust top line performance overshadowed by higher costs

RAM PRASAD SAHU
Mumbai, 20 July

Consumer electricals and durables major, Havells India, delivered a strong revenue performance in the first quarter (April-June/Q1), while its operating performance fell short of expectations. While top line growth was led by the cable and wire (C&W), consumer durables, and renewables businesses, the Lloyd Consumer segment disappointed.

Although profitability took a hit due to higher raw material and advertising costs, margins are expected to recover in the second quarter (July-September/Q2), aided by price hikes and the normalisation of marketing costs.

The stock has sharply underperformed the BSE 100 over the past six months, falling 16 per cent during the period, compared with a 4 per cent decline in the broader index. Going ahead, the key monitorables, according to analysts Manish Valecha and Surbhi Lodha of Anand Rathi Research, are the pace of margin recovery in Lloyd, stability in raw material prices, execution of planned capacity additions, and the scaling up of the renewables business.

The brokerage remains positive on the company's long-term prospects and has maintained a "buy" rating, albeit with a revised lower target price of ₹1,379.

The company reported 19.7 per cent year-on-year (Y-o-Y) revenue growth in the June quarter, aided by robust demand across categories. The revenue beat was largely driven by a 27 per cent Y-o-Y jump in the C&W segment, followed by 15 per cent growth in Lloyd's revenue. Among the other segments, electrical consumer durables and lighting posted revenue growth of 12 per cent Y-o-Y and 4 per cent, respectively. The switchgear segment, however, reported a 3 per cent Y-o-Y decline due to lower exports. The 15 per cent drop in exports was attributed to disruptions in West Asia.

The C&W business recorded low single-digit volume growth in the C&W segment. Volatility in raw material prices remains the primary near-term challenge and has affected procurement patterns and ordering activity. The company, however, does not see any operational or execution-related issues and remains on track with its planned capacity additions.

Despite strong top line growth, gross margins contracted sharply by 218 basis points (bps) to 31.3 per cent, while the operating margin declined by 228 bps Y-o-Y to 7.3 per cent.

According to Equirus Securities, this was below expectations due to stepped-up and front-loaded brand-building efforts in Q1, aided by higher media investments, which are expected to normalise over the rest of the year.

Overall, healthy top line growth was more than offset by a sharp margin miss across the core business, along with wider losses at Lloyd, resulting in earnings below expectations. With recent price hikes and normalising advertising spends, management remains positive on the margin outlook, it added.

While Lloyd posted 15 per cent revenue growth, it came off a favourable base in the year-ago quarter. Analysts Shalin Choksy and Jignesh Thakur of JM Financial Research point out that despite being less aggressive in pursuing market-share gains, profitability remained elusive, as the segment reported a negative 4 per cent earnings before interest and tax margin. The brokerage has cut its 2026-27 earnings estimates by 8 per cent, while keeping those for 2027-28 and 2028-29 unchanged. It has maintained an "add" rating on the stock with a target price of ₹1,300.

Low on power
Base=100



YOUR MONEY

Momentum funds: Why these volatile offerings merit a bet

HIMALI PATEL

Motilal Oswal Asset Management Company (AMC) has launched the new fund offer (NFO) of its BSE Midcap 150 Momentum 30 Index Fund. Investors can now choose from 27 single-factor momentum funds with combined assets under management (AUM) of ₹18,690 crore.

How momentum works

Momentum investing buys recent outperformers and avoids weaker stocks. "The strategy assumes that stocks that have been doing well may continue to perform well for some time while weak stocks may continue to lag," says Chetan Kukreja, chief of research — passive funds, Motilal Oswal Asset Management Company.

Momentum indices measure six- and 12-month price movements, adjusting returns for volatility. "The strategy takes positions in rising stocks and exits them when their price trends show signs of reversal. The investor then moves to another set of firms whose prices display upward momentum," says Chintan Haria, principal — investment strategy, ICICI Prudential AMC. Momentum defies the instinct to buy low and sell high. "It assumes that stocks which have outperformed may continue to do so for some time because information gets reflected in prices gradually and investor behaviour often reinforces existing trends," says Arihant Bardia, chief investment officer and founder, Valtrust.

Most funds lack long-term track record

Index fund	AUM (₹ cr)	Return (%) 1-yr	3-yr
UTI N200 MMTM 30	8,541.2	-2.1	12.6
Edelweiss N MC150 MMTM50	1,723.3	-0.5	18.8
Nippon India N500 MMTM 50	1,254.8	-0.5	NA
Tata N MC 150 MMTM 50	1,201.7	-0.8	18.2
Motilal Oswal N200 MMTM 30	971.6	-2.5	12.2

N: Nifty; MC: midcap; MMTM: momentum Returns are of direct plans of passive, single-factor, momentum funds. Above one-year returns are annualised. Returns as on July 17, 2026. AUM as on June 30, 2026. Source: Value Research

Rules bring discipline

Kukreja opines that this approach removes dependence on an individual manager's investment style or bias. Ankit Singhania, head — passive business, Edelweiss Mutual Fund, adds that smart beta funds generally cost less than actively managed funds.

This strategy works best in bull markets with stable trends and market leadership. "These funds have the potential to outperform broad benchmarks in bullish phases," says Satish Dondapati, fund manager — ETF, Kotak Mutual Fund."The strategy seeks to capture the maximum upside in stocks, while avoiding value traps," says Haria. Momentum has historically ranked among the best-performing factors across global equity markets.

Prepare for sharp swings

Momentum funds can be volatile, especially over the short to medium term. Midcap variants may swing more because midcap stocks are more volatile.

"Lower liquidity in midcap stocks can add to volatility," says Dondapti.In 2008, the Nifty 200 Momentum 30, Nifty Midcap 150 Momentum 50 and Nifty 500 Momentum 50 indices would have fallen 60 per cent, 65.1 per cent and 64.2 per cent, respectively.

Reversals, directionless markets and frequent leadership changes can hurt returns. "A sudden shift from a risk-on environment to a risk-off environment can also trigger sharp drawdowns," says Bardia."Investors who enter after a phase of strong recent performance may be disappointed when the cycle turns," says Chirag Muni, executive director, Anand Rathi Wealth. Muni points out that factor indices select a limited number of stocks from their underlying benchmarks, which can increase stock and sector concentration.Infrequent rebalancing may leave holdings in the portfolio that no longer meet the momentum objective, while higher turnover can raise transaction costs.

Check suitability

Momentum funds may suit investors with at least a five-year horizon who can withstand high volatility and underperformance, and prefer systematic rules to discretionary stock-picking. "They may also suit investors seeking diversification across investment styles instead of relying only on value or growth," says Bardia.

Include in satellite portfolio

Use momentum funds only as a satellite allocation alongside a core portfolio holding a largecap or broad-market fund."Investors can take advantage of the volatility in these funds by investing via systematic investment plans (SIPs)," says Singhania. Finally, do not judge the strategy based on its short-term returns as it tends to underperform periodically.

The writer is a Mumbai-based independent journalist

Automatic EPF transfer after a job switch? Here's what can delay it

Employees changing jobs no longer need to submit a separate request to transfer their Employees' Provident Fund (EPF) balance in many cases.

The Employees' Provident Fund Organisation (EPFO) now enables automatic transfer for eligible members, reducing paperwork and speeding up the process.

Here are the details:

1. The automatic transfer is initiated after the new employer deposits the first month's EPF contribution.
2. It's available to members whose Universal Account Number (UAN) is linked with Aadhaar, whose know your customer (KYC) is complete, and whose PF accounts are directly managed by the EPFO.
3. Employees covered under exempted PF trusts are generally not eligible for this facility.
4. The transfer may be delayed if there are errors in EPFO records.
5. Issues include an inactive UAN, incomplete KYC, unlinked Aadhaar, wrong bank details or the previous employer not updating employee's date of exit.

Check these details

- Ensure your UAN is active and linked with Aadhaar
- Complete and verify your KYC, including PAN and bank details
- Check that your previous employer has updated your date of exit
- Verify your service history on the EPFO Unified Member Portal
- Ensure your new employer has deposited the first month's EPF contribution, as this triggers automatic transfer.

Read full report here:mybs.in/2g7ke71

COMPILED BY AMIT KUMAR

బ్రిటన్ ప్రధానిగా ఆండీ బర్న్‌హామ్ బాధ్యతలు

లండన్: లేబర్ పార్టీకి కొత్తగా ఎన్నికైన ఆండీ బర్న్ హ్యామ్ బ్రిటన్ కొత్త ప్రధానమంత్రిగా సోమవారంనాడు ప్రమాణ స్వీ కారం చేశారు. బ్రిటన్ రాజకీయాల్లో దేశాన్ని ఒక కొత్త దిశ వైపు నడిపిస్తానని వాగ్దానం చేశారు. సమస్యల పరిష్కారం దిశగా తన రాజకీయాలు ఉంటాయని అన్నారు. ఏభై ఆరేళ్ల బర్న్ హామ్ తన ముందున్న ప్రధానులు సంప్రదాయంగా అనుసరించిన పోడియం నుంచి కాకుండా తన కొత్త హెడ్ క్వార్టర్స్ నుంచి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గత నలభై ఏళ్లలో చేపట్టని అతిపెద్ద సంస్కరణలు ముందుకు తీసుకురానున్నామని, ఒక కొత్త రాజకీయ నమూనా, ఆర్థిక నమూనాతో ముందుకు వెళ్తామని చెప్పారు. కీర్ స్మార్టర్ ఇటీవల బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అనివార్యమైంది. దీంతో లండన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేసంలో లేబర్ పార్టీ పక్షనేతగా ఆండీ బర్న్ హామ్ను ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ షబానా మహ్మద్ అధికారికంగా ప్రకటించారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిందిగా బర్న్‌హ్యామ్‌ను కింగ్ ఛార్లెస్ 3 సోమవారంనాడు ఆహ్వానించారు.

వాంగ్‌చుక్ వైద్యపరీక్షల నివేదిక ఇవ్వండి సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: పలు డిమాండ్లపై ఇరవై మూడు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ వైద్య పరీక్షల నివేదికను, హెల్త్ బులిటెన్‌ను తమకు సమర్పించాలని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిని ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు ఆదేశించింది. సోనమ్ వాంగ్ చుక్‌ను ప్రైవేటు ఆసుపత్రికి తరలించాలని ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో ఢిల్లీ హైకోర్టును ఆదివారంనాడు ఆశ్రయించారు. అయితే ఆమె చేసిన విజ్ఞప్తిని హైకోర్టు తోసిపుచ్చింది. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించింది. ఆరోగ్యం క్షీణిస్తున్నా స్వచ్ఛందంగా ఆసుపత్రిలో చేరకపోవడంతో బలవంతంగా ఆయనను ఆసుపత్రికి తీసుకు వెళ్లే అధికారం ప్రభుత్వానికి ఉందని పేర్కొంది. వైద్యులు ఆయన ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ఆయన అనుమతితోనే వైద్యులు మందులు ఇస్తున్నారని ప్రధాన న్యాయమూర్తి డీకే ఉపాధ్యాయ, జస్టిస్ తేజాస్ కరియా పేర్కొన్నారు. ఇవాల్టి శాంపుల్ అనాలసిస్‌ను కూడా నివేదికలో చేర్చాలని, వాంగ్‌చుక్‌ను ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చేందుకు అనుమతించాలా వద్దా అనే దానిపై మంగళవారంనాడు ఒక నిర్ణయం తీసుకుంటామని డివిజన్ బెంచ్ స్పష్టం చేసింది. విచారణకు ఎయిమ్స్ ఇన్‌చార్జి డైరెక్టర్, ఎయిమ్స్ ఎమర్జెన్సీ డాక్టర్, గతంలో వాంగ్‌చుక్‌ను పరీక్షించిన వైద్యుడు హాజరుకావాలని కూడా కోర్టు ఆదేశించింది. సోనమ్ వాంగ్‌చుక్ రక్త నమూనాల కోసం ప్రైవేటు ల్యాబ్ను ఆంగ్మో ఆశ్రయించారని తెలుస్తున్నందున ఆ నివేదకను కూడా కోర్టుకు సమర్పించాలని ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. దీనికి ముందు ఈ కేసును సత్వరం విచారించాలని ఆంగ్మో తరఫు సీనియర్ న్యాయవాది కోరడంతో విచారణ ధర్మాసనం అంగీకరించింది. నిరాహార దీక్ష సాగిస్తున్న వాంగ్‌చుక్‌ను జంతర్ మంతర్ నుంచి బలవంతంగా గత శనివారంనాడు బలవంతంగా సఫ్దర్ జంగ్ ఆసుపత్రికి తరలించారు. పోటీ పరీక్షల్లో అవకతవకలు జరగడం, ఇటీవల నీట్ పరీక్షలు రద్దు కావడంతో పలువురు ప్రాణాలు తీసుకోవడం వంటి ఆరోపణలపై జూన్ 28 నుంచి సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష సాగిస్తున్నారు.

ఢిల్లీ లాఠీఛార్జిని నిరసిస్తూ కాంగ్రెస్ కాగడాల ప్రదర్శన

పాల్గొన్న మంత్రులు పొన్నం, అజహర్

మన తెలంగాణ/హైదరాబాద్: నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ ఢిల్లీలో శాంతియుత పార్లమెంట్ మార్చ్ నిర్వహించిన విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీ, హింసాత్మకంగా మారడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కాగడాల ప్రదర్శన నిర్వహించింది. సోమవారం సాయంత్రం సచివాలయం రాజీవ్ గాంధీ చౌక్ నుంచి లిబర్టీ అం బేద్కర్ విగ్రహం వరకూ కాగడాలతో నిర్వహించిన భారీ నిరసన ర్యాలీలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్, ఖైరతాబాద్ డిసిసి అ ధ్యక్షుడు మోత రోహిత్ ఇతర నాయకులు కార్యకర్తలూ పాల్గొన్నారు. మంత్రులు కూడా కాగడాలు చేతపట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ నీట్ పరీక్షపై మౌనం వీడాలని, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని వారు నినాదాలు చేశారు. విద్యార్థులపై పోలీసులతో లాఠీ చార్జీ చేయించడం దుర్మార్గమని మంత్రి పొన్నం మం డిపడ్డారు.

సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచుతూ లోక్‌సభలో బిల్లు

బిల్లును సభలో ప్రవేశపెట్టిన కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్వాల్

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్యను పెంచుతూ రూపొందించిన ఆర్డినెన్స్ స్థానే బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో సోమవారంనాడు ప్రవేశపెట్టింది. అత్యున్నత న్యాయస్థానంలో అంతకంతకూ పేరుకుపోతున్న కేసులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ చర్య ఎంతగానే ఉపయోగపడుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. నీట్ పరీక్షాపత్రం లీక్, అయోధ్య రామాలయం నిధుల దుర్వినియోగంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో సభలో తలెత్తిన ఆందోళనల మధ్య కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. ఆ వెంటనే ఇందుకు సంబంధించిన ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చింది. అనంతరం కొత్త జడ్జీలను నియమించింది. దీంతో ప్రస్తుతం ఉన్న 34 మంది సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య 38కి చేరింది. ఈ బిల్లును రాజ్యాంగ సవరణ అవసరం లేదు. బిల్లు ఆమోదానికి సాధారణ మెజారిటీ ఉంటే సరిపోతుంది. 1956లో సుప్రీంకోర్టులో సీజెఐతో కలిసి 10 మంది జడ్జీలు ఉండేవారు. దీనిని 1960లో 13కు పెంచగా, 1977లో 17కు, 1986లో 25కు, 2008లో 30కి, 2019లో 34కు పెంచారు. కాగా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే సుప్రీంకోర్టు జడ్జీల పెంపునకు సంబంధించిన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం విశేషం.

త్రిపుర డిజిపి అనుమానాస్పద మృతి

ఆత్మహత్యగా ప్రాథమిక నిర్ధారణ

అగర్తలా : త్రిపుర డిజిపి అనురాగ్ ధన్‌ఖడ్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సోమవారంనాడు పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విగతజీవిగా పడి ఉన్న ఆయనను పోలీసులు గుర్తించారు. అనురాగ్ ఆత్మహత్య చేసుకుని చనిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తు వివరాల మేరకు, సోమవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఆఫీస్ ఛాంబర్‌లో విగతజీవిగా పడి ఉన్న అనురాగ్‌ను పోలీసులు గుర్తించారు. ఆయనను గోవింద్ భల్లబ్ పంత్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. అనురాగ్ మరణానికి గల సరైన కారణాలు ఇంకా తెలియరాలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, అనురాగ్ ధన్‌ఖడ్ 1994 బ్యాచ్‌కు చెందిన త్రిపుర క్యాడెర్ ఐపిఎస్ అధికారి. 2025 మే నెలలో త్రిపుర డీజీపీగా బాధ్యతలు చేపట్టారు.

బహదూర్‌గూడ భూములపై హైకోర్టు కీలక ఆదేశాలు

- నలుగురు రైతులకు ఊరట
- తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ప్రభుత్వ చర్యలకు బ్రేక్

మన తెలంగాణ/హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బహదూర్‌గూడ భూముల వివాదంలో రాష్ట్ర హైకోర్టు కీలక మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. వివాదాస్పద భూముల్లో ప్రభుత్వం ఎలాంటి తదుపరి చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేస్తూ నలుగురు రైతులకు తాత్కాలిక ఉపశమనం కల్పించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బహదూర్‌గూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 3, 4లో ఉన్న 28 ఎకరాల భూమి తమదేనని, గత 30 ఏళ్లుగా ఆ భూముల్లో సాగు చేస్తున్నామని పేర్కొంటూ నలుగురు రైతులు హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపిస్తూ పిటిషనర్లు మూడు దశాబ్దాలుగా ఆ భూముల్లో వ్యవసాయం చేస్తున్నారని తెలిపారు. భూములపై పిటిషనర్లకు హక్కులు ఉన్నాయని, ఇటీవల ప్రభుత్వ యంత్రాంగం చేపట్టిన చర్యల వల్ల సాగు హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని వాదించారు. వివాదాస్పద భూముల్లో అధికారులు జోక్యం చేసుకోవడం వల్ల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి హాజరై వాదనలు వినిపించారు. పిటిషనర్లు తమ హక్కులను నిరూపించేందుకు చూపుతున్న పట్టాదారు పాస్ పుస్తకాలపై సంబంధిత అధికారుల సంతకాలు లేవని కోర్టుకు వివరించారు. కేవలం కొన్నేళ్లుగా సాగు చేస్తున్నారనే కారణంతో భూమిపై యాజమాన్య హక్కులు కల్పించలేమని పేర్కొన్నారు. వివాదాస్పద భూమి ప్రభుత్వ భూమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన భూములు సర్వే నంబర్లు 28, 62 పరిధిలోని ప్రభుత్వ భూములేనని, పిటిషనర్లు పేర్కొంటున్న సర్వే నంబర్లు 3, 4లోని భూముల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని కోర్టుకు తెలియజేశారు. ఇరు పక్షాల వాదనలు పరిశీలించిన హైకోర్టు, రైతుల తరఫు వాదనలను ప్రాథమికంగా పరిగణనలోకి తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు పిటిషనర్లుగా ఉన్న నలుగురు రైతులు సాగు చేస్తున్నట్లు పేర్కొన్న భూముల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. దీంతో రైతులకు తాత్కాలిక ఉపశమనం లభించింది.

ఇది 28ఏళ్ల యువబృందం ఘనత

- 56 ఏళ్ల యువకుడు గురించి మాట్లాడలేదు
- రాహుల్‌పై మోడీ విమర్శలు
- పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగనివ్వాలని పిలుపు

న్యూఢిల్లీ: హైదరాబాద్‌కు చెందిన అంతరిక్ష స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ విజయవంతంగా చేపట్టిన రాకెట్ ప్రయోగాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. ఈ సందర్భంగా లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఉద్దేశించినట్లుగా పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఈ విజయం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమే ఉన్న యువ శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల బృందానికి చెందిందని, '56 ఏళ్ల యువకుడికి చెందినది కాదు' అని వ్యంగ్యంగా అన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు సంప్రదాయ ప్రసంగంలో మోదీ మాట్లాడుతూ.. దేశ యువత అంతరిక్ష రం గంలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించిందన్నా రు. స్కైరూట్ స్టార్టప్‌లో పనిచేస్తున్న బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లు మాత్రమేనని తనకు తెలియజేశారని చెప్పారు. అలాంటి యువతే ఈ ఘనతను సాధించిందని, తాను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదని వ్యాఖ్యానించారు. ప్రధాని నేరుగా రాహుల్ గాంధీ పేరు ప్రస్తావించకపోయినా, ఆయన వ్యాఖ్యలు కాంగ్రెస్ నేతను ఉద్దేశించినవేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

మోడీ స్కైరూట్ విజయాన్ని ప్రస్తావిస్తూ

ప్రపంచంలో చాలా కొద్ది దేశాల్లోనే ప్రైవేట్ రంగం ఇలాంటి విజయాలను నమోదు చేస్తోందన్నారు. భారత యువత సామర్థ్యం, ఆశయాలు అంతరిక్షం అంత విశాలంగా ఉన్నాయని ఈ విజయం ప్రపంచానికి చాటిచెప్పిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికపై భారత్ ప్రతిష్ఠ మరింత పెరుగుతోందని, దీనికి ఈ విజయం మరో నిదర్శనమని చెప్పారు. గత నెల రోజుల్లో దేశం అనేక కీలక విజయాలను సాధించిందని ప్రధాని తెలిపారు. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ వేదికలపై, ఇప్పుడు అంతరిక్ష రంగంలో కూడా భారత్ గర్వించదగ్గ విజయాలను నమోదు చేసిందన్నారు. ఈ విజయాలన్నీ ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపాయని చెప్పారు. ఈ ఘనత వెనుక భారత శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, కార్మికుల సమిష్టి కృషి ఉందని ప్రధాని కొనియాడారు. దేశాభివృద్ధి లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. సంస్కరణల ద్వారా ప్రభుత్వం కల్పించిన అనుకూల వాతావరణమే యువ ఆవిష్కర్తలకు ధైర్యాన్ని, అవకాశాలను అందించిందని మోదీ అన్నారు. దేశం 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' ఎక్కిన ఫలితంగానే యువత ప్రపంచ స్థాయి విజయాలను సాధిస్తున్నారని చెప్పారు. ఇ టీవలి కాలంలో రాజస్థాన్‌లో భారీ చమురు శు ద్ధి కర్మాగారాన్ని దేశానికి అంకితం చేసినట్లు, దేశంలోని మూడో సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించినట్లు ప్రధాని గుర్తుచేశారు.

ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ కార్యాచరణ

టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి

మన తెలంగాణ/హైదరాబాద్ : ఎల్‌నినో సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని, ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యమని టిజిఎస్‌పిడిసిఎల్ సిఎండి జితేష్.వి.పాటిల్ సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ డిమాండ్‌లో సంభవించే పెరుగుదలను ముందుగానే అంచనా వేసి, రాష్ట్రంలోని ప్రతి గృహం, రైతు, పరిశ్రమ, వాణిజ్య సంస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం, ఇంధన శాఖ, టీజెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యుత్ పంపిణీ వ్యవస్థను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

అయోధ్య విరాళాల దుర్వినియోగంపై సిట్ విచారణకు పరిశీలించండి

రాజకీయాలకు కోర్టు వేదిక కాదు
సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : అయోధ్య రామమందిర నిధుల దుర్వినియోగం కేసుపై సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆలయ విరాళాలు దుర్వినియోగం ఆరోపణలతో దాఖలైన పిటిషన్లను సోమవారం విచారించింది. ఈ కేసును స్థానిక పోలీసుల ద్వారా కాకుండా సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం ద్వారా విచారణ జరిపే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఈ సందర్భంగా సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూడవద్దని పిటిషనర్లను హెచ్చరించింది. కోర్టులు రాజకీయ వేదికలు కావన్న కోర్టు హితవుపలికింది. విరాళాల అవకతవకల ఆరోపణలపై నిష్పాక్షికంగా, సమగ్రంగా దర్యాప్తు జరగడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా దర్యాప్తు పురోగతిపై స్థాయి నివేదికను ధర్మాసనానికి సమర్పించారు.

విద్యార్థుల గళాన్ని లాఠీలతో అణచలేరు: సిపిఐ

మన తెలంగాణ / హైదరాబాద్ : న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 'చలో పార్లమెంట్' కార్యక్రమంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు జరిపిన లాఠీచార్జీ, అక్రమ నిర్బంధాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నర్సింహా అన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం పోలీసు లాఠీలతో స్పందించడం ప్రజాస్వామ్య విలువలకు అవమానమని ఆయనన్నారు. ఎన్‌టిఎలో జరిగిన అవినీతి, పరీక్షల నిర్వహణపై ఉన్న ఆందోళనలకు సమాధానం ఇవ్వకుండా నిరసనలను అణచివేయడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గత 12 ఏళ్లుగా బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, జాతీయ ఆస్తుల విక్రయం చేస్తోందని ఆరోపించారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, నిర్బంధించిన వారిని బేషరతుగా విడుదల చేయాలని, లాఠీచార్జీకి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఎన్‌టిఎలో సమగ్ర సంస్కరణలు చేపట్టి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

లాఠీచార్జీ అమానుషం :ఎఐఎస్‌ఎఫ్

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీలో 'చలో పార్లమెంట్' మార్చ్ నిర్వహిస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు జరిపిన లాఠీ చార్జీ, టియర్ గ్యాస్ ప్రయోగాన్ని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని, ఆ హక్కును అణిచివేసే విధంగా పోలీసులు వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల గొంతును లాఠీలతో మూయాలనే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, గుజరాత్‌లలోనే వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

భార్యపై కత్తితో భర్త దాడి

- ఏన్కూరు పోలీస్ స్టేషన్‌లో ఘటన
- తీవ్రంగా గాయపడిన మహిళ
- ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- నిందితుడి అరెస్టు

మన తెలంగాణ/ఏన్కూరు: ఏన్కూరు మండల పరిధిలోని ఎర్రబోడు తండాకు చెందిన భూక్య రాంబాబు, తన భార్య రజినిపై కత్తితో దాడి చేసిన ఘటన సోమవారం తీవ్ర కలకలం రేపింది. కుటుంబ కలహాలు ఈ ఘటనకు దారి తీసినట్లు సమాచారం. స్థానికుల వివరాల ప్రకారం.. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండటంతో రజిని తన పుట్టింట్లో ఉంటోంది. ఇదిలా ఉంటే గ్రామ సంఘం ద్వారా తీసుకున్న రుణం చెల్లించాలని సంఘ సభ్యులు ఒత్తిడి చేయడంతో రజినిని ఏన్కూరులోని ఎస్‌బిఐ బ్యాంకుకు తీసుకవచ్చారు. ఈ విషయం తెలుసుకున్న భర్త రాంబాబు బ్యాంకు వద్దకు వచ్చి రజినితో వాగ్వాదానికి దిగినట్లు తెలిసింది. ఇదే సమయంలో అంతకుముందు రజిని కుమార్తె తన తల్లిపై ఏన్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, విచారణ నిమిత్తం పోలీసులు రజినిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. పోలీస్‌స్టేషన్‌కు రజిని వెళ్లడాన్ని గమనించిన రాంబాబు పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని తన వద్ద ఉన్న కత్తితో ఆమెపై దాడికి పాల్పడ్డాడు. రజినికి తీవ్ర రక్తస్రావమైంది. పోలీసులు వెంటనే ఆమెను ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం వైద్యులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై ఏన్కూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దాడికి గల పూర్తి కారణాలు, కుటుంబ వివాదాలపై విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీస్‌స్టేషన్ లోనే ఈ ఘటన జరగడంతో ఏన్కూరు పోలీస్‌స్టేషన్ పరిసరాల్లో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతని వద్ద ఉన్న కత్తిని స్వాధీనం చేసుకొని క్రైం నెం. 152/2026, యూ/సెక్షన్.109, 85 బిఎన్‌ఎస్ అండ్ సెక్షన్ 3 అండ్ 4 ఆఫ్ డీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. నిందితుడు భూక్యా రాంబాబును అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు ఎస్సై నారబోయిన సంధ్య తెలిపారు.

మాతా-శిశు ఆరోగ్య సంరక్షణలో తెలంగాణకు జాతీయస్థాయి గుర్తింపు

రాష్ట్ర ఆరోగ్య శాఖ పనితీరును మెచ్చిన కేంద్ర ప్రభుత్వం
ప్రోత్సాహకంగా రూ.200 కోట్ల అదనపు నిధుల మంజూరు

మన తెలంగాణ/హైదరాబాద్ : మాతాశిశు ఆరోగ్య సేవల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రం సాధించిన ఫలితాలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ.200 కోట్ల అదనపు నిధులను మంజూరు చేసిందని సోమవారం ఓ ప్రకటనలో ఆమె వెల్లడించారు. ఈ నిధులను రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాతాశిశు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఎంపిక చేసిన హాస్పిటల్లలో నవజాత శిశు సంరక్షణ విభాగాల విస్తరణ, లేబర్ రూములు, ఆపరేషన్ థియేటర్లను జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఆధునికీకరణ, మిడ్‌వైఫరీలెడ్ కేర్ యూనిట్లు, కంగారూ మదర్ కేర్ (కెఎంసి) వార్డులు, లాక్టేషన్ మేనేజ్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.